# సూర్యగ్రహణం

## సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్

Regd. 192/2019





**తేదీ : 21-06-2020 ఉదయం 10-23. శ్రీశార్వరినామ సంవత్సరం జ్యేష్ఠ అమావాస్య ఆదివారం .మృగశిర -4 , ఆరుద్ర -1 పాదాలు మిథున రాశి లో రాహుగ్రస్త అంగుళ్యాకారంలో సూర్య గ్రహణం సంభవిస్తోంది .**

**తెలంగాణ రాష్ట్రానికి**

**గ్రహణ ఆరంభకాలం : ఉ . 10.14**

**గ్రహణ మధ్యకాలం : ఉ . 11.55**

**గ్రహణ అంత్యకాలం : మ . 1.44**

**గ్రహణ ఆద్యంతం పుణ్య కాలం 3 గంటల 30 నిమిషాలు**

**ఆంధ్ర రాష్ట్రానికి**

**గ్రహణ ఆరంభకాలం : ఉ . 10.23**

**గ్రహణ మధ్యకాలం : మ .12.05**

**గ్రహణ అంత్యకాలం : మ . 1.51**

**గ్రహణ ఆద్యంతం పుణ్య కాలం 3 గంటల 28 నిమిషాలు**

**గ్రహణ నియమాలు**

గ్రహణం రోజు అనగా 21-06-2020 ఆదివారం నాడు ఉదయం 6 గంటల వరకు సామాన్య మానవులు అందరూ అన్నపానాదులు ముగించాలి. వృద్ధులు, చిన్నపిల్లలు, అనారోగ్య సమస్యలు ఉన్నవారు మాత్రం ఉదయం 8 గంటల వరకు తినవచ్చు. అది కూడా అల్పాహారాన్ని మాత్రమే తీసుకోవాలి. ఈ గ్రహణం మిధున రాశి వారు మృగశిర, ఆరుద్ర పునర్వసు నక్షత్ర జాతకుల వారు ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ గ్రహణం చూడరాదు.

గ్రహణ పట్టు ,మధ్య , విడుపుస్నానాలు ఆచరించే వారు యాధావిధిగా స్నానం ఆచరించి,మంత్రానుష్టానములను నిర్వహించుకోవచ్చును.

గ్రహణం సమయంలో ఎవరి నక్షత్ర జపం వారు చేసుకోవచ్చును. లేదా మీకు ఏదైనా మంత్రానుష్టానం ఉంటే ఆ మంత్రం జపం చేసుకోవచ్చు. లేదా సూర్య గాయత్రి మంత్రం జపం చేసుకోవచ్చు.

సూర్య గాయత్రి - ఓం ఆదిత్యాయచ విద్మహే మహా శుభగాయచ ధీమహి, తన్నో ఆదిత్య ప్రచోదయాత్.

గ్రహణం  రోజు అనగా ఆదివారం మధ్యాహ్నం గ్రహణం విడుపు తర్వాత అనగా మధ్యాహ్నం 2  గంటలకు ఇల్లు శుభ్రంగా కడుగుకుని, స్నానం చేసే నీళ్ళలో చిటికెడు పసుపు,రెండు హారతి కర్పూరం బిల్లలను చూర్ణం చేసుకుని నీళ్ళలో వేసుకుని తప్పక అందరూ తల స్నానం చేసుకోవాలి.ఆ తర్వాత ఇంట్లో ఉన్న పూజాగదిని శుభ్రపరచుకుని గాయత్రి ( జంధ్యం ) ని మార్చుకుని, దేవత విగ్రహాలను,యంత్రాలను "పులికాపి" చేయాలి. శుద్ధమైన నీళ్ళలో చిటికెడు పసుపు వేసి దేవుని విగ్రహాలు,యంత్రాలు ప్రోక్షణ చేసి దీపారాధన అలంకరణం చేసి మహా నైవేద్యం కొరకు బెల్లంతో చేసిన మరమాన్నం వండి దేవునికి నివేదన చేసి హారతి ఇచ్చి మనస్సును ప్రశాంతగా ఉంచుకుని మూడు ప్రదక్షిణలు నిధానంగా చేసి మనస్సులో సమస్త గ్రహదోష నివారణ కలిగించమని సాష్టాంగా నమస్కారం చేస్తూ విన్నవించుకోవాలి, ఆడవారు సాష్టాంగ నమస్కారం ఎప్పుడు ,ఎక్కడ చేయకూడదు.ఆడవారు కేవలం మోకాళ్ల పైనే చేయాలి.ముఖ్యంగా గర్భిణిలు నిలబడే నమస్కరించుకోవాలి,

ముఖ్యంగా గర్భవతులు ఎలాంటి భయందోళన పడవలసిన అవసరం లేదు. గర్భవతులు ఎవరైన గ్రహణం ప్రత్యక్షంగా చూడ

కూడదు, మనస్సును ప్రశాంతంగా ఉంచుకుని ఆధ్యాత్మిక చింతనతో ఉంటే మీకు మరీ మంచిది. గ్రహణ సమయంలో కదలకూడదు,మల,మూత్ర విసర్జన చేయకూడదు. గ్రహణం ప్రారంభానికి ముందే కాలకృత్యాలు తీర్చుకోవాలి. ఎవరినైనా పెద్దవారిని పక్కన కూర్చోబెట్టుకుని వారి ద్వారా సపర్యలు పొందాలి.

ఇంట్లో పూజ అయిన తర్వాత గుడికి, దైవ దర్శనాలకు వెళ్ళే వారు వెళ్ల వచ్చును. మిధున, కర్కాటక,వృచ్చిక మీన రాశుల వారు తగు గ్రహణ దోష పరిహార ప్రక్రియలను మీకు అనుకూలమైన పండితులను సంప్రదించి దోష పరిహార జప,దానాదులను చేసుకోవాలి.ద్వాదశ రాశుల వారు గోమాతకు బియ్యం, తోటకూర,బెల్లం గోధుమలు కలిపి ఆవునకు తినిపించాలి. గోమాత మనం పెట్టిన దాన్యం తినేప్పుడు మూడు ప్రదక్షిణలు చేస్తే సమస్త దోషాలు తొలగిపోతాయి. నరదృష్టి కొరకు కట్టిన గుమ్మడి కాయ లేదా కొబ్బరి కాయలను గుమ్మంపై నుండి తీసివేసి మళ్లి కొత్త వాటిని అనుభవజ్ఞులైన పండితులచే పూజించి ఇంటికి,వ్యాపార సంస్థలకు కట్టుకోవాలి.గ్రహణం తర్వత మనం ఇంటి రక్షణ కోసం కట్టిన గుమ్మడి,కొబ్బరి కాయలు శక్తి కోల్పోతాయి.కాబట్టి తిరిగి మనకు,మన కుంటుబ సభ్యుల కొరకు ,ఇంటికి,వ్యాపార సంస్థల రక్షణ కొరకు తప్పక కట్టుకోవాలి.

శుభఫలం మేష , మకర , కన్య , సింహ రాశులకు

మధ్యమ ఫలం వృషభ , కుంభ , ధనుస్సు , తుల రాశులకు

అధమ ఫలం మిథున , మీన , వృశ్చిక , కర్కాటక రాశులకు వారికి అధమ ఫలం .

మిథునరాశివారు ఖచ్చితంగా గ్రహణ శాంతి చేయించుకోవాలి .

* 21.06.2020 ఆదివారం సూర్యగ్రహణం విధి విధానములు గూర్చి కూడా తెలుసు కుందాం......

ముఖ్యమైన సూచనలు •

1.సూర్యగ్రహణము సంభవించే ఝాముునకు నాలుగు ఝాములు (2-12 గంటలు)

ముందుగా ఎటువంటి ఆహారము చేయరాదు.

2.చంద్రగ్రహణమునకు మూడు ఝాములు ముందుగా చేయరాదు.

బాలురు (7 వయస్సు) వృద్ధులకు ఈ నియమము లేదు.

ఈవిధమున పూర్తిగా నిరాహారముగా ఉండలేని వాళ్ళ పాలు,పండ్లు వంటి లఘువైన ఆహారమును స్వీకరించవచ్చును.

3. గ్రహణమునకు ముందు ఝాములో (3 గంటలు) అది కూడా నిషేధమే. • నీళ్ళు, పక్వముకాని పదార్థములు వీటి శుద్ధి కొరకు వాటిపై దర్భలు వేసియుంచేది పెద్దల సాంప్రదాయకం. అలా ఉంచిన పదార్థాలను గ్రహణానంతరం వాడుకోవచ్చును. కాని గ్రహణ సమయానికి పూర్వమే వండిన పదార్దములు పనికిరావు.

4.గ్రహణ ఆరంభానికి ముందుగానే మడివస్త్రములు,వైదిక కర్మానుషానికి కావలసిన ఆసనములు,పంచపాత్ర ఉద్దరిణి,పళ్ళెములు వీటిని సిద్దపరుచుకోవాలి. తిల తర్పణములు వదిలడు. వారు వాటికి కావలసిన తిలములు,దర్పలు,పుస్తకములు వీటిని సిద్ధపరుచుకోవాలి.

5.గ్రహణము ప్రారంభమైన తరువాత సచేలముగా (కట్టుకున్న వస్త్రముతో)స్నానము చేయవలెను. వైదిక కర్మానుషానికి కావలసిన

శుభ్రమైన నీళ్ళు సిద్ధపరుచుకోవలెను. మడివస్త్రములు ధరించుకోవలెను.

6.గ్రహణము విడిచిన పిదప స్నానము చేయువరకు జపతపముల సామగ్రి తప్ప మిగిలిన వస్తువులను తాకరాడు. ముఖ్యముగా పడకలు/గుడ్డలను తాకరాదు. తాకినచో వాటిని తడిసిన పిదపే ఉపయోగించవలెను. దీనినే గ్రహణాశౌచము అందురు.

7.మిగిలిన ఆశౌచము అనగా జాత/మృతాశౌచములు కలిగిన వాళ్ళు కూడా గ్రహణ సమయమున వైదిక కర్మానుషానికి కావలసిన శుద్ధి పొందుదురు. కావున వాళ్ళ కూడా యథావత్తుగా ఆచరించవలెను. రజస్వల స్త్రీలకు కూడా వేరే నీళ్ళతో స్నానము కలదు.

8.గ్రహణ సమయమున వృధా కార్యములు చేయకుండా గాయత్రి మొదలగు జపములు చేయవలెను. గ్రహణ సమయమున చేసెడి జపము ఎక్కువ రెట్లు ఫలితములు ఇచ్చును.

9.మంత్రోపదేశము స్వీకరించుటకు మంచి తరుణము ఇది. గ్రహణ కాలమున నిదురించుట మలమూత్రములు విసర్జించుట చేయరాదు.

0గ్రహణ కాలమున పితృ తర్పణములు కచ్చితముగా ఆచరించవలెను.

10.రాత్రిలో సంభవించే చంద్రగ్రసణమునకు కూడా ఇదే నియమము. గ్రహణము విడిచే సమయములో దానములు చేయవలెను.

*అష్టదిక్పాలకులను గ్రహణ దోష నివారణకు సంబంధించిన ప్రార్థన శ్లోకములను పఠించవలెను. ఆ శ్లోకములు క్రింద ఇవ్వబడినవి.:-*

11.గ్రహణాన్ని ప్రత్యక్షముగా చూడరాదు. వస్త్రమును అడ్డుగా పెట్టి చూడవచ్చును. నీటిలోనో తైలములోనో ప్రతిఫలింప చేసి చూడవచ్చును.

12. గర్భిణీ స్త్రీలు సూర్య/చంద్ర కాంతి తన శరీరములో పడకుండా ఇంటి లోపల ఉండవలెను. కావున వాళ్ళు పై చెప్పిన విధముగా కూడా గ్రహణాన్ని చూడరాదు. గర్భములోనున్న శిశు రక్షణ కొరకు భగవన్నామ జపం,స్తోత్రములు పఠించవలెను.

13. గ్రహణము విడిచిన తర్వాత మోక్షస్నానము చేయవలెను. లేనిచో తరువాత వచ్చే గ్రహణము వరకు ఆశౌచము వదలదు.

14.ఏ నక్షత్రంలో గ్రహణము సంభవించునో దానికి ముందు వెనుక నక్షత్రములు 10వ (అనుజన్మ) 19వ (త్రిజన్మ నక్షత్రములకు దోషము సంభవించును. ఆయా నక్షత్రములో జన్మించిన వాళ్ళకు పూర్వ కర్మ స్వభావమును అనుసరించి రాబోయే శ్రమములు సూచించబడుచున్నది. కావున వాళ్ళు మిక్కిలి ప్రయత్నముతో ప్రాయశ్చిత్తములు చేసుకోవలెను. 0వచ్చే జ్యేష్ఠ అమావాస్య (21-06-2020) ఆదివారము రోజున గ్రహణము సంభవించడం వలన "చూడామణి గ్రహణము"అని పేరు పొందినది.

15.వచ్చే ప్లవ నామ సంవత్సరములో గ్రహణము లేదు. తరువాత శుభకృత్ సంవత్సరమున ఆశ్వీజ అమావాస్యలో కూడా స్వల్పకాలమే సంభవించు గ్రస్తాస్త గ్రహణము.

16.కావున ఈ దీర్ఘకాల గ్రహణ సమయాన్ని సద్వినియోగ పరుచుకోవలెను. ఈ సారి ముందు చెప్పినట్లు నక్షత్రములో

జన్మించిన వాళ్ళు శాంతి చేసుకోవలెను. సులభైన శాంతి పద్ధతి క్రింద ఇవ్వబడినది.

17.గ్రహణ కాలములు కొన్ని నగరములకు క్రింద ఇవ్వడమైనది.
గ్రహణ ప్రారంభములో
సంకల్పము,స్నానము. గ్రహణ సమయమున తర్పణము,జపము.
మోక్ష కాలమున దానములు.

సూర్య గ్రహణ సంకల్పం

చూడామణి నామక రాహుగ్రస్త ఖండగ్రాస సూర్య గ్రహణము

అస్మిన్ వర్షే జ్యేష్ఠ బ అమావాస్య భాను వాసరే 21.06.2020 మృగశిర నక్షత్రే, సింహ లగ్నే, మిథున రాశ్యాం సూర్యోదయాది ఘటికా ౧౧-౩౭ వి, సమయే ఉదయం 10-18 ని. చూడామణి నామక రాహుగ్రస్త ఖండగ్రాస సూర్య గ్రహణం (ఈ సూర్య గ్రహణం ఉత్తర, మధ్య భారత దేశం అంతటా స్పష్టంగా కనిపిస్తుంది. దక్షిణ భారతదేశంలో పాక్షికంగా కనిపిస్తుంది. ఆసియా ఖండంలో దాదాపుగా అన్నిచోట్లా, తూర్పు/దక్షిణ ఐరోపా, ఉత్తర ఆస్ట్రేలియా, ఆఫ్రికాలో దాదాపు అన్ని

ప్రాంతాలు, పసిఫిక్ మరియు హిందూ మహాసముద్రం లో కనిపిస్తుంది. ఈ ప్రాంతాలలో జీవించు వారందరికీ గ్రహణ పట్టింపు కలదు. అమెరికా, కెనడా ఇత్యాది ప్రాంతాలలో ఇది కనబడదు. కావున వీరికి గ్రహణ పట్టింపు లేదు) :

గ్రహణ స్పర్శ ఉ 10-18

మధ్య ప 12-00

మోక్షం   ప 13-48

ఆద్యన్త పుణ్యకాలం గం 03-30 ని

గ్రహణ శాంతి:

ఈ గ్రహణము మృగశిర నక్షత్ర జాతకులకు, వృషభ, మిథున మరియు వృశ్చిక రాశి వారికి ప్రతికూలము. వీరు గ్రహణ శాంతి చేసుకోవాలి.

గ్రహణ దానము:

రాగి పాత్రలో ఆవుపాలు పోసి వెండితో చేసిన సూర్య, చంద్ర మరియు సర్ప బింబాలను అందులో వేసి సంకల్ప యుక్తముగా దానం చేయునది.

గ్రహణ సంకల్పం:

'మమ జన్మరాశి, జన్మ నక్షత్ర,అరిష్ట స్థాన స్థిత గ్రహణ సూచిత సర్వారిష్ట ప్రశాంతి పూర్వక,ఏకాదశ స్థాన స్థిత గ్రహణ సూచిత శుభ ఫలప్రాప్త్యర్థం బింబ దానం కరిష్యే'

గ్రస్యమానే భవేత్స్నానం, గ్రస్తే హోమార్కచంద్ర కే ।

మండలేముచ్యమానేతు దానం ముక్తౌతు మజ్జనమ్ ।।

గ్రహణము పట్టు సమయమున స్నానము, గ్రహము పూర్ణముగా పట్టిన పిదప జప హోమాదులును, విడుపున దానమును, గ్రహణ మొక్షానంతరము తిరిగి స్నానమును, చన్ద్ర సూర్య గ్రహణము లందు ఆచరించ వలయును.

సర్వం గంగా సమం తోయం సర్వే వ్యాస సమా ద్విజా ।

సర్వం భూమి సమం దానం, తద్దానం మేరు సన్నిభం ||

గ్రహణ సమయమున వాపి, కూప తటాకము లందలి జలమంతయు గంగా జలముతో సమానమగును. బ్రాహ్మణులందరూ వ్యాస ముని సమానితులగుదురు. ఏ చిన్న దానమైన భూదాన సమానమైన ఫలితాన్ని ఇస్తుంది. అట్టి కాలమున జానులు చేసుకునే ఏ చిన్న దానమైనను మేరు పర్వతమంత ఉన్నతమైన ఫలమును ప్రసాదించును – అని పెద్దలు చెప్పుకొని యున్నారు. కావున గ్రహణ సమయమున మనుజులు యథావిధిగా స్నాన జప హోమ దానాదులను ఆచరించుట అత్యంత పుణ్య ప్రదము మరియు ఆరోగ్య కరము, శుభ ప్రదము అగును.

గ్రహణ ఫల విశ్లేషణ:

నిజానికి ఈ సంవత్సరంలో మనకు ఒకే గ్రహణం కనిపిస్తుంది. అదే పైన తెలుపబడిన చూడామణి నామక రాహుగ్రస్త ఖండగ్రాస సూర్య గ్రహణం. కాని ఈ గ్రహణానికి 15 రోజుల ముందు అనగా 05.06.2020, జ్యేష్ఠ పౌర్ణమి నాడు పెనమ్బ్రల్ అనగా ఛాయాబింబ చంద్ర గ్రహణం సంభవించినది. ఈ ఛాయాబింబ చంద్రగ్రహణం

గ్రహణమును గ్రహణముగా పరిగణించము. ఎందుకంటే ఇది సామాన్యుడి కంటికి కనబడునది కాదు. భూమి ఛాయ యొక్క బాహ్య వలయం నుండి చంద్రుడు సంచరిస్తాడు. దీన్ని నిజానికి మన హిందూ ధర్మ శాస్త్రాలు మరియు జ్యోతిష గ్రంథాలు గ్రహణం గా పరిగణించవు. అదే విధంగా పైన తెలుపబడిన సూర్య గ్రహణం.

యద్యేకస్మిన్ మాసే గ్రహణం రవిసోమాయోస్తదా క్షితిపాః ।
స్వబలక్షోభైః సజ్జక్ష్యమాయాన్త్యతిశస్త్రకోపశ్చ ।। (బృహత్సంహిత ౫-౨౬)

ఒకవేళ సూర్య మరియు చంద్ర గ్రహణములు ఒకే నెలలో గాని లేదా నెల రోజులలో గాని సంభవించిన ఎడల పాలకులకు నష్టము వాటిల్లుతుంది. ఇట్టి గ్రహణములు వారి నాశనమునకు కారణము కాగలవు. వారి సైన్యం తిరుగుబాటు చేయుట వలన వారు నశించి పోవుదురు. భయంకరమైన రక్తపాతము సంభవిస్తుంది.

(ఇట్టి యోగము పాలకులకు ప్రతికూల ఫలాలను సూచించు చున్నది. ప్రధానంగా మిలిటరీ పెత్తనం గల దేశాలలో చిక్కులు అధికంగా

ఉంటాయి. ఇట్టి దేశాలలో మిలిటరీ తిరుగుబాటు జరుగు అవకాశం ఉన్నది)

చంద్రార్కయోరేకమాసే గ్రహణం న ప్రశస్త్యతే ।
పరస్పరం వాదం కుర్యుః స్వబలక్షుభితా నృపాః ।। (కశ్యప సంహిత)

అనగా సూర్య మరియు చన్ద్ర గ్రహణాలు ఒకే మాసములో సంభవించడం ప్రశస్త్యము కాదు. వారి స్వంత సైన్యం తిరుగుబాటు వలన మరియు పరస్పరం సంహరించుకొనుట వలన నశించి పోవుదురు.

(పాలకులకు మరియు వారి సైన్యానికి మధ్య విభేదాలు పెరుగు అవకాశాలు ఉన్నాయి. పాలకులు పరస్పరం కలహించుకుంటూ ఉంటారు. పరస్పర దూషణలు తారాస్థాయిలో ఉంటాయి)

కారూకశూద్రమ్లేచ్ఛాస్ ఖత్రుతీయాంశే సమన్త్రిజనాస్ ।
(బృహత్సంహిత ౫-౨౯)

దివ తృతీయాంశ భాగమున గ్రహణము సంభవించిన ఎడల చేతివృత్తులు చేసుకోను వారికి, కళాకారులకు, మ్లేచ్ఛులకు మరియు మంత్రులకు కీడు, బాధ మరియు దుఃఖము సంభవిస్తుంది.

(చేతివృత్తులు చేసుకోను వారు, కళాకారులకు ఈ సంవత్సరంలో ప్రతికూల ఫలాలను సూచించు చున్న ది. వారికీ చిక్కులు అధికంగా ఉంటాయి. అనుకున్నంతగా ఆదరణ లభించదు. నిరాదరణకు గురియగు అవకాశము ఉంది)

మధ్యాహ్నే నరపతిమధ్యదేశహా శోభనశ్చ ధాన్యార్ఘః ।
తృణభుగమాత్యాన్తః పురవైశ్యఘ్నః పఞ్చమే ఖాంశే ॥
(బృహత్సంహిత ౫-30)

ఒకవేళ గ్రహణము మధ్య దినము లేదా చతుర్థ ఖాంశ భాగమున సంభవించిన ఎడల మధ్య దేశపు రాజులు నశించుదురు, వారికి కీడు సంభవించును. మొక్కజొన్న పంటకు ధరలు తక్కువగా ఉంటాయి. గ్రహణము పంచమ ఖాంశ భాగమున సంభవించిన ఎడల చతుష్పాదులు (పశువులు), మంత్రులు, అంతఃపురం లో గల స్త్రీలు మరియు వైశ్యులకు నష్టము వాటిల్లును.

(మధ్య దేశంలో ఇప్పటికే రాజకీయ స్థితిగతులు విపరీతంగా ఉన్నాయి. మధ్య దేశంలో గల రాష్ట్రాలయందు ఇట్టి చిక్కులు ఇంకనూ అధికమగు సూచనలున్నాయి. తత్సంబంధిత పాలకులకు చిక్కులు తప్పవు. మంత్రి పదవులందున్న వారికి ఈ సంవత్సరం అగ్నిపరీక్ష వలే ఉంటుంది. ఒకవైపు రాజు మరొక వైపు ప్రజల మెప్పు పొందుటకు వారు అహర్నిశలు శ్రమించ వలసి ఉంటుంది. వ్యాపారులకు ప్రతికూల ఫలాలు అధికంగా ఉంటాయి)

మిథునే ప్రవరాఙ్గనా నృపా నృపమాత్రా బలినః కలావిదః ।
యమునాతటజాః సబాహ్లికా మత్స్యాః సుహ్మజనైః సమన్వితాః ।।
(బృహత్సంహిత ౫-౩౭)

మిథున రాశిలో గ్రహణము సంభవించిన ఎడల ఉన్నత స్థానములందు గల స్త్రీలు, ఉత్తమజాతి స్త్రీలు, రాజులు మరియు వారికి సమానమైన వారు, కళ లందు నిష్ణాతులైన వారు, యమునా నది తీర ప్రాంతము లందు నివసించు వారు, బాల్హ, విరాట మరియు సుహ్మ ప్రాంతవాసులు – వీరందరూ కూడా కష్టాలను ఎదుర్కొందురు.

గ్రాసనామితి యదా త్ర్యంశః పాదో వా గృహ్యతేఽథవాఽప్యర్ధమ్ ।

స్ఫీతనృపవిత్తహానిః పీడా చ స్ఫీతదేశానామ్ || (బృహత్సంహిత ౫-౪౬)

ఒకవేళ, బింబము యొక్క తృతీయ లేదా చతుర్థ భాగము లేదా అర్ధ భాగము గ్రహణ ఛాయా తో కనిపించకుండా పోయిన ఎడల, ఇట్టి గ్రహణమును 'గ్రాసన' గ్రహణం అని అంటారు. ఇట్టి గ్రహణ ప్రభావము వలన చక్కగా వృద్ధి చెందుతున్న రాజులు మరియు రాజ్యాలకు కీడు వాటిల్లుతుంది. ధన సంపత్తి నశించి పోతుంది. వృద్ధి చెందుతున్న దేశాలు, వృద్ధి చెందాలనే అభిలాష గల దేశాలయందు క్షామము, కరువు కాటకాలు సంభవిస్తాయి.

స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం –

న్యాయేన మార్గేణ మహీం మహీశాః |

గో బ్రాహ్మణేభ్య శ్శుభమస్తు నిత్యం –

లోకాస్సమస్తా స్సుఖినోభవంతు. ||

ఇక్కడ నుండి  ఎలా చేయాలి పెద్దలు చెప్పిన విధముగా ఆచరించి సత్ ఫలితాన్ని పొందుదాం........
శ్రీ సిద్ధేశ్వరానంద భారతీ స్వామివారు తెలియజేసిన గ్రహణపురశ్చర్యవిధానం...

గ్రహణ_ప్రభావము:-
సూర్య, చంద్ర గ్రహణాలలో ఏది వచ్చినా గ్రహణం పట్టిన దగ్గర నుండి విడచిన దాకా ఒకే_మంత్రం జపం చేస్తే అది ఒక జప పురశ్చరణతో సమానం...... ఆ సమయం అసుర శక్తులు అంటే రాజస, తామస శక్తులు విజృంభిస్తాయి. కనుకనే సాత్విక శక్తి కేంద్రాలయిన దేవాలయాలు అన్నింటిని మూసివేస్తారు....... రాజస, తామస విద్యలు ఆ సమయంలో సాధన చేస్తే మంత్రం శీఘ్రసిద్ధిని, ఉత్తమ ఫలితాన్ని, సత్వర సిద్ధిని ఇస్తుంది......

గ్రహణ సమయంలో నది వద్దగానీ, సముద్ర తీరానికి గాని వెళ్ళి..... నదిలోనైతే బొడ్డులోతు నీళ్ళలో నిలబడి, సముద్రం వద్దనైతే తీరంలో దర్భాసనం మీద కూర్చుని గానీ, లేదా తమ ఇళ్లోలో గాని ఆచమనం ప్రాణాయామం చేసిన తరువాత......

✔సంకల్పం:-

మమోపాత్త సమస్త దురితక్షయ ద్వారా శ్రీ __పరదేవతా ముద్దిస్య,

శ్రీ ___పరదేవతా ప్రీత్యర్థం,

__గోత్రోద్భవస్య,

__నామధేయస్య అహం,

శ్రీ __పరదేవతా ప్రీత్యర్థం,

పవిత్ర ___గ్రహణకాలే, స్వర్గాది మోక్షపర్యంతం,

శ్రీ __మంత్ర జపం కరిష్యే...

అని సంకల్పం చెప్పుకుని గ్రహణం ప్రారంభసమయం నుండి గ్రహణం విడిచేదాకా జపాన్ని చేయాలి..... దీనికి ముందు గ్రహణం పట్టు స్నానం - జపం తరువాత విడుపు స్నానం చెయ్యాలి..... జపం పూర్తయిన తరువాత తిరిగి మూడు సార్లు ఆచమనం చేసి కొన్ని నీళ్ళు చేతిలో తీసుకుని......

✔జప_సమర్పణ:-

అనేన మయాకృతేన శ్రీ ___పరదేవతా మంత్ర జపేన,

శ్రీ ___పరదేవతా సుప్రీతా సుప్రసన్నా వరదా భవతు.

శ్రీ __పరదేవతా సంపూర్ణ అనుగ్రహ కటాక్ష సిద్యర్థం, ఏతత్ జపఫలం శ్రీ __పరదేవతా చరణారవిందార్పణమస్తు..., తత్సత్ బ్రహ్మార్పణమస్తు.

అని ఆ నీటిని అరివేణం (ఒక పళ్ళెం)లో విడవాలి...... అలా విడిచిన నీటిని మూడు సార్లు తీర్థంగా తీసుకోవాలి..... ఈ విధంగా జప సమర్పణ చెయ్యాలి. దీనిని గ్రహణ పురశ్చర్య అంటారు.....

గ్రహణం పట్టినప్పటి నుండి విడిచే వరకూ ఉన్న సమయం అది 1 గంటైనా, అరగంటైనా ఆ సమయంలో చేసిన జపం (సంఖ్యతో_పనిలేదు) 1 లక్ష జపంతో సమానం...

కాబట్టి గ్రహణ సమయాన్ని వినియోగించుకుంటే సాధకులకు మంచిది..... గ్రహణం తరువాత రోజు లేదా మంచిరోజు పురశ్చరణలో చెప్పిన విధంగా పదివేల హోమం, ఒక వేయి తర్పణం, ఒక వంద మార్జనం లేదా అభిషేకం, పది మంది బ్రాహ్మణుల_భోజనం యథావిధిగా చేయాలి.......

గ్రహణ జపం వల్ల కేవలం జప_సంఖ్య మాత్రమే కలిసి వస్తుంది, హోమాది మిగతా విధులు యధాతథం....